అనారోగ్య బాధితులకు సీఎం రూ.4 లక్షల ఆర్థిక సాయం

తక్షణమే ఆర్థికసాయం అందించాలని సీఎం కలెక్టర్ కు మౌఖిక ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం : ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి శుక్రవారం విజయనగరం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న బాధితులు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. దారిద్ర్య రేఖకు దిగువ కుటుంబాలకు చెందిన వారమని వైద్యానికి, చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం కావాలని విన్నవించుకున్నారు. వారి సమస్యలను ముఖ్యమంత్రితో మొరపెట్టుకున్నారు. ఆయన బాధితుల సమస్యలను విని వారిలో మనోధైర్యం నింపే ప్రయత్నం చేశారు. బాధితుల్లో ఒకరు ముఖ్యమంత్రిని చూడగానే బోరున విలపించగా వెంటనే స్పందించి మేమున్నామని ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైద్య కళాశాల ప్రారంభోత్సవం అనంతరం తిరుగుప్రయణంలో హెలీప్యాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రిని గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న పూసపాటిరేగ గ్రామానికి చెందిన చిన్నారి తోంపల లేఖన, గంట్యాడ మండలం కొర్లాం గ్రామానికి చెందిన బోన్‌మేరో వ్యాధిగ్రస్థుడైన దూరి భానుప్రసాద్, శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం దేరశం గ్రామానికి చెందిన పోలియో వ్యాధిగ్రస్థుడు పిల్లా శంకర రావు, అనుకోని ప్రమాదంతో వీల్ చైర్ కు పరిమితమైన సి. శిగడాం మండలం నిద్దాం గ్రామానికి చెందిన చౌదరి గణేశ్ కలిశారు. సహాయాన్ని అభ్యర్థించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున నలుగురికీ రూ.4 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని కలెక్టర్ నాగలక్ష్మిని ఆదేశించారు. మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన అనారోగ్య బాధితులకు తక్షణమే ఆర్థిక సహాయం అందించేందుకు కలెక్టర్ తీవ్ర కృషి చేశారు. కలెక్టరేట్ ఏవోకు స్వయంగా ఫోన్ చేసి నిమిషాల వ్యవధిలో చెక్కులు సిద్ధం చేయించి హెలీప్యాడ్ వద్దకు రప్పించారు. అక్కడికక్కడే ఆమె సంతకాలు చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించేందుకు ప్రయత్నించగా... నీ చేతుల మీదుగానే ఇచ్చేయ్ తల్లి అని ముఖ్యమంత్రి చిరునవ్వుతో చెప్పారు. అలాగే సీఎంని కలిసి సమస్యలు విన్నవించుకున్న అనారోగ్య బాధితులు తోంపల లేఖన, దూరి భానుప్రసాద్, పిల్లా శంకర రావు, చౌదరి గణేశ్ లకు జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్, జేసీ కె. మయూర్ అశోక్ ల చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. అనంతరం వారితో బృందంతో ఫోటో దిగారు. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, వెలమ కార్పొరేషన్ ఛైర్పర్సన్ నెక్కల నాయుడు బాబు, డీసీహెచ్ ఎస్ డా. గౌరీ శంకర్, ఆరోగ్య శ్రీ కో-ఆర్డినేటర్ డా. అప్పలరాజు, భోగాపురం, తెర్లాం ఎంపీడీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ధ్యేయంగా ప్రభుత్వ పనితీరు

- టీడీపీ రిలే నిరాహారదీక్షల మద్దతు సభల్లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : స్కిల్ డెవలప్మెంట్ స్కాములో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చూస్తుంటే ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయంగా కనిపిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు అన్నారు. ఎస్.కోటలోని దారగంగమ్మ ఫంక్షన్ హాలు వద్ద మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్, ఆకుల డిపో వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ, జామి మండల అధ్యక్షుడు లగుడు వెంకటరావు నేతృత్వంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహారదీక్షల శిబిరాలను సీపీఐ రాష్ట్ర నేత కామేశ్వరరావు, జిల్లా, మండల నాయకులు సందర్శించి టీడీపీ నేతలకు శుక్రవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం ఇతర పార్టీలపై కక్ష సాధింపు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ జరపకుండానే చంద్రబాబు నాయుడుని సీఐడీ అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించటాన్ని ఆక్షేపించారు. ఇక మంత్రులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, ఇతర ప్రతిపక్ష నేతలపై వాడుతున్న భాష, వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అరెస్టయి జైలులో ఉండగానే మరొక కేసులో చంద్రబాబుకి పీటీ వారెంట్ కోసం కోర్టులో సీఐడీ పిటిషన్ వేయడం ముమ్మాటికీ కక్ష కాక మరేమిటని ప్రశ్నించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన 73 ఏళ్ల వయస్సున్న చంద్రబాబు నాయుడుపై సీఐడీ దాఖలు చేసిన కేసును వెనక్కి తీసుకుని భేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు మద్ది కృష్ణ, ఎస్.కోట సిపిఐ మండల పార్టీ కార్యదర్శి మోపాడ మధు, సిపిఐ పార్టీ నాయకులు వాడపల్లి గోపి, కండిపల్లి భీముడు, సరిపల్లి రాంబాబు, ముంతా గోవింద, ఎస్.కోట మోటారు యూనియన్ కార్మికులు సంఘీ భావం తెలిపారు. ఎస్కోట నియోజకవర్గ ఐదు మండలాల మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, టి.ఎన్.ఎస్.ఎఫ్, తెలుగు యువత, తెలుగుమహిళా, తెలుగురైతు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సీపీఐ నేత కామ్రేడ్ శివ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జిల్లా కార్మిక నేతగా, ఎంపీటీసీగా, సీపీఐ మండల కార్యదర్శిగా కామ్రేడ్ వాడపల్లి శివ సేవలు చిరస్మరణీయమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ది క్రిష్ణ అన్నారు. ఎస్.కోటలోని సీపీఐ కార్యాలయంలో కామ్రేడ్ శివ 19వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణ మాట్లాడుతూ సీపీఐ నేతయిన శివ ఎంపీటీసీగా పనిచేసిన అనతికాలంలోనే అభివృద్ధికి దూరంగా అత్యధిక శాతం పేదలు నివసిస్తున్న బర్మాకాలనీ, శ్రీనివాస కాలనీల్లో సీసీ, గ్రావెల్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టి రాజకీయాల్లో ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. ఇక మోటారు, కళాసీ కార్మికుల సంక్షేమానికి, ఇళ్ల స్థలాల మంజూరుకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. అనంతరం కామ్రేడ్ శివ సేవలను స్మరిస్తూ సీపీఐ నేతలు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మోపాడ మధు, జిల్లా, మండల నాయకులు కండిపల్లి భీముడు, వాడపల్లి గోపీ, నిమ్మకాయల అప్పలరాజు, స్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంబంగి సహకారంతో తాగునీటి బోరు

విశాలాంధ్ర-తెర్లాం: బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు సహకారంతో విజయరాంపురం ఏ బూరిపేట గ్రామంలో ప్రజలు పడుతున్న తాగునీటి సమస్యను గుర్తించి బోరు వేయించారు. దీనికి గ్రామస్తుల తరపున విజయరాం పురం గ్రామ సర్పంచి బూరి మధుసూదన్ రావు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో మండల స్థాయి నాయకులు ఎంపీపీ నర్సిపల్లి ఉమాలక్ష్మి , వైస్ ఎంపీపీ చేపన సత్యనారాయణ, జడ్పిటిసి (ప్రతినిధి) గర్భాపు రామారావు మరియు ఏఎంసి చైర్మన్ బొమ్మి శ్రీను, మండల స్థాయి అధికారులు ఎంపీడీవో రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

సీతంలో ఇంజనీర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధి లో గల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని,56వ ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ కమాండ్ ఏరియా అథారిటీ, జలవనరుల శాఖ జాయింట్ డైరెక్టర్ కె.సుబ్బరాయ శాస్త్రి, విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇంజనీర్స్ డే యొక్క థీమ్ "ఇంజినీరింగ్ ఎ రెసిలెంట్ ఫ్యూచర్: బిల్డింగ్ స్ట్రాంగర్, స్మార్టర్, సేఫర్", ఈ స్ఫూర్తిని విద్యార్థులంతా తమలో అవగతం చేసుకోవాలని కోరారు. అలాగే తన వివేకవంతమైన ఉపన్యాసంతో ఇంజనీరింగ్ రంగంలో తాజా పురోగతి, నమూనా మార్పులపై లోతైన అవగాహన విద్యార్థులకు కల్పించారు. కార్యక్రమంలో సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణరావు, మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యా విషయాలలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంజనీర్స్ డే వేడుకలను పురస్కరించుకుని సివిల్ ఇంజినీరింగ్ విభాగం నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుమతులు ముఖ్యఅతిథి అందజేశారు. కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి. సి.హెచ్. వెంకట లక్ష్మి ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.డి.వి.ఎ. నాయుడు , సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి. రవి కిషోర్‌బి ఇతర విభాగాధిపతులు,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

లక్షలు కొట్టు... పట్టాలు పట్టు...!

ఇందిరమ్మ కాలనీ ఇళ్లపట్టాల విషయంలో జరుగుతున్న దందా!

పై సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న ఇళ్ల స్థలాల ఆక్రమణల వెనుక ప్రస్తుతం అక్కడ ఉన్న వైసీపీ నాయకులు, నూతన ఇంచార్జ్ వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ఇందిరమ్మ కాలనీలో ఇళ్ల పట్టాల దందా ఏ స్థాయిలో జరుగుతుందో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న అన్నారు. శుక్రవారం ఇందిరమ్మ కాలనీలో ఈ మధ్యన జరుగుతున్న అక్రమ ఇళ్ల స్థలాలను శుక్రవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న పరిశీలించారు. ఈ సందర్భంగా కోట మాట్లాడుతూ ఇదే ఇందిరమ్మ కాలనీలో ఎటువంటి పట్టాలు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన కొన్ని పునాదులను మున్సిపల్ అధికారులు జెసిబి తో తొలగించిన విషయం పట్టణ ప్రజానీకానికి అందరికీ తెలిసిందేనని. ఆ తరువాత ఏదైతే తొలగించిన పునాదులను మరల నిర్మించుకోవడానికి ఒక్కో వ్యక్తి నుండి 3 నుండి 4 లక్షల కొంత మంది కౌన్సిలర్లు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయని. ఇవే కాక 32 కెవి కరెంట్ వైర్లు కింద ఎవరైతే నిర్మాణాలు చేపట్టారో వారి వద్ద నుండి కూడా భారీగా లక్షల్లో డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయని . మరియు సచివాలయానికి వెళ్లే దారిలో మట్టి రోడ్డు ను ఆనుకొని సుమారు 15 పట్టాల వరకు అక్రమ పునాదులు నిర్మించడం జరిగిందని వాటి జోలికి ఈ మున్సిపల్, రెవెన్యూ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని... ప్రశ్నించారు. పట్టణానికి కూతవేటు దూరంలో ఇంత భూదందా జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ఏం నోరు మెదపడం లేదని అన్నారు. ఇందిరమ్మ కాలనీ ఇళ్ల స్థలాల ఆక్రమణల వెనుక స్థానిక ఎమ్మెల్యే శంబంగి చిన్న అప్పలనాయుడు ఆయన సోదరుడి హస్తం ఉందని ఎమ్మెల్యే సోదరుడి అండదండలు చూసుకునే ఇందిరమ్మ కాలనీ వైసిపి నూతనవార్డు ఇంచార్జ్ భూ దందాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు . ఇందిరమ్మ కాలనీలో జరుగు తున్న ఇళ్ల పట్టాల అవినీతిపై గతంలో మున్సిపల్ లో పెద్ద దుమారమే జరిగిందని. ఇప్పటికైనా అధికారులు ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న భూ దందాలపై సమగ్ర విచారణ చేపట్టాని లేని పక్షంలో ఏదైతే ఆక్రమం చేసిన ఇళ్ల స్థలాలను ఇల్లు లేని నిరుపేదలతో భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి ఆ స్థలాలను పేదలకు పంచుతామని హెచ్చరించారు. అంతేకాక పక్క గ్రామస్థులకు ఇక్కడ పెట్టాలివ్వడంలో ఆంతర్యం ఏమిటి? పట్టణంలో పేదవాళ్ళు లేరని అనుకుంటున్నారా ...? లేకపోతే బొబ్బిలి నియోజకవర్గం లొ పక్కి వాళ్లకు తప్ప వేరేవాళ్లకు స్థానం లేదా...? అని అధికార పార్టీ నాయకులను ప్రశ్నించారు.

దొరకని యూరియా... రైతన్న బేజారు

జిల్లా వ్యాప్తంగా కొరత సృష్టించిన వ్యాపారులు

డీఏపీ తీసుకుంటేనే ఏరియా ఇస్తామని కంపెనీల మెలిక

తలలు పట్టుకుంటున్న అధికారులు

ఆశగా ఎదురుచూస్తున్న రైతులు

విశాలాంధ్ర-జామి: ప్రస్తుతం వరి పంట సాగు దశలో ఉండడంతో యూరియా వేయాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. దీంతో ఒక్క సారిగా రైతులంతా వ్యాపారుల వద్దకు ఆర్బికేలు వద్దకు పరుగులు తీస్తున్నారు. కానీ ఈ ఏడాది కంపెనీలు ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యాపారులకు తగినంతగా సరఫరా చేయడం లేదు. ఇక ఆర్ బి కేలకు సరఫరా చేసిన యూరియా ఆయా ప్రాంతాల రైతులకు ఏమాత్రం చాలడం లేదు. దీంతో రైతులంతా తలో దిక్కున పరుగులు పెడుతున్నారు. ఎందుకీ ఇబ్బంది...! గతంలో రైతులకు యూరియా కొరత ఉండేది కాదు. ప్రైవేట్ వ్యాపారుల వద్ద విచ్చలవిడిగా లభ్యం కావడంతో రైతులు తమకు నచ్చిన సమయాల్లో తీసుకుని పంటకు జల్లుకునేవారు. కానీ ఈసారి వ్యాపారులకు ఇవ్వకపోవడంతో కొరత ఏర్పడింది. జామి మండలంలో గత ఏడాది వ్యవసాయ శాఖ ద్వారా 456 టన్నుల యూరియా సరఫరా కాగా ఈ ఏడాది ఎప్పటికే 468 టన్నుల యూరియా సరఫరా జరిగిపోయింది. అయినా మరో వెయ్యి టన్నుల యూరియా అవసరము ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో కంపెనీలను అధికంగా సరఫరా చేయమని వ్యవసాయ శాఖ అధికారులు అడిగినా రెండు లారీల యూరియా కావాలంటే ఒక లారీ డిఏపీ తీసుకోవాలని కంపెనీలు మెలిక పెడుతున్నాయి. దీంతో అధికారులు తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జామి మండలంలో కొందరు వ్యాపారులు యూరియాను తీసుకువచ్చిన కొద్ది గంటల్లోనే అమ్ముడు పోవడం జరిగింది. ప్రస్తుతం యూరియా కోసం రైతులు ఇతర మండలాలకు కూడా పరుగు పెడుతున్నారు. ఇక ఆర్ బి కే ల ద్వారా సరఫరా చేస్తున్న యూరియాకు డిమాండ్ ఎక్కువగా ఉంది. రైతుకు కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తుండడంతో ఎక్కువ భూమి సాగు చేసే రైతులు తగినంత యూరియా లభ్యం కాక ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం వరి పంటకు రెండో దశలో యూరియా జల్లాల్సి ఉంది. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ కొరతనుంచి తమను గట్టి ఎక్కించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వరిని ఆశిస్తున్న చీడపీడలు సస్యరక్షణ చర్యల్లో రైతన్న

విశాలాంధ్ర-వేపాడ: మండలంలో వరి పంటను చీడపీడలు ఆశిస్తుండడంతో రైతులు అప్రమత్తమవుతున్నారు. ఇప్పటి వరకు వరి పంట ఆశాజనకంగా ఉండగా కొన్ని రకాల వరిని చీడపీడలు పట్టి పీడిస్తున్నట్లు రైతులు అంటున్నారు.దీనిపై మండల వ్యవసాయాధికారులు స్పందించి చీడపీడల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ తెగుల్లుకు వాడాల్సిన మందులను కూడా సూచించడంతో రైతులు పెట్టుబడులకు వెనుకాడకుండా అవసరమైన మందులను కొనుగోలు చేసి పిచికారీ చేస్తున్నారు.కాగా వరి సాగుకోసం ఈ ఏడాది అధికంగా పెట్టుబడులు పెట్టాల్సి రావడం తో రైతులు ఆర్థికంగా సతమతమౌతున్నారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉంది. పంట పుష్కలంగా పండి అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం రైతుకు గిట్టుబాటు ధర ఇస్తే ఆర్థికంగా నిలదొక్కుకొనే అవకాశం ఉంటుంది.

లేవలేని స్థితిలో ఉన్న మహిళకు నూతన పింఛను అందజేత

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణం, 5వ సచివాలయం పరిధిలో కస్పావీధిలో నివాసం ఉంటున్న తాళాబత్తుల సత్యవతి అనే మహిళ మంచం పై లేవలేని స్థితిలో ఉన్న ఆమెకు (వికలాంగురాలు) విజయనగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, చీపురుపల్లి జడ్పిటిసి ప్రతినిధి వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, చీపురుపల్లి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పతివాడ రాజారావు చేతుల మీదుగా నూతనంగా మంజూరైన పెంక్షన్ ను ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం కన్వీనర్ అలిగి శ్రీను, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ముజకీర్, శివాలయం పాలకవర్గ సభ్యులు మరియు చీపురుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కో- కన్వీనర్ ప్రభాత్ కుమార్ వాలంటీర్ శివ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా పొట్నూరు

విశాలాంధ్ర-గుర్ల: వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా పొట్నూరు సన్యాసినాయుడు నియమితుల య్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన తండ్రి మాజీ శాసనసభ్యులుగా, ఈయన రెండు పర్యాలు సర్పంచ్ గా, ప్రస్తుతం ఈయన భార్య గుర్ల ఎంపిపి గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీనియర్ నేతగా ఉన్న పొట్నూరు సన్యాసినాయుడుకు. వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా పార్టీ బాధ్యతలు అధిష్టానం అప్పగించింది. తమకు అవకాశం కల్పించిన మంత్రి బొత్స సత్యనారాయణ కు, పార్టీ అధ్యక్షులు, జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని పూజలు

విశాలాంధ్ర-మెంటాడ : అక్రమ అరెస్టుతో రిమాండ్ లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం ఆధ్వర్యంలో మండల టిడిపి శ్రేణులతో మండలంలో గల శ్రీ దుర్గాదేవి గుడిలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గొర్లె ముసలి నాయుడు, పెద మేడపల్లి ఎంపీటీసీ రెడ్డి ఎర్నాయుడు, సిరిపురపు గురు నాయుడు, సీనియర్ నాయకులు రెడ్డి ఆదినారాయణ, కొరిపిల్లి చిన్నమనాయుడు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరయ్య వారసులుగా గర్వించాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: ఇంజనీర్లు విశ్వేశ్వరయ్య వారసులుగా గర్వించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ దినోత్సవం జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇంజనీరింగ్ శాఖలు, సమాచార పౌర సంబంధాల శాఖ, ఇతర శాఖల సిబ్బంది రక్తదానం చేశారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి ఎనలేని సేవలు అందించారని, తుంగభద్ర, కృష్ణరాజ సాగరం వంటి ఎన్నో చారిత్రాత్మక కట్టడాలు సాక్ష్యంగా నిలిచాయన్నారు. తన విశిష్ట సేవలతో ఇంజనీర్ నుండి మైసూరు కు దివాన్ గా పనిచేసిన గొప్ప వ్యక్తి అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో చేస్తున్న ఉద్యోగంలో గర్వంగా భావించాలని ఆయన హితవు పలికారు. లక్షలాది మంది ఇంజనీరింగ్ విద్యార్థుల్లో కొద్ది మంది మాత్రమే ప్రభుత్వ సర్వీసులలో చేరగలిగారని, అందుకు గర్వించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం రావడం కష్టంగా ఉన్న రోజుల్లో ఉద్యోగాన్ని పొందడం గొప్ప అవకాశంగా తీసుకుని ఇచ్చిన పనిని పూర్తి చేయగల నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రాధాన్యత భవన నిర్మాణంలో భాగంగా ప్రతిభ కనపరచిన ఇంజనీరింగ్ సహాయకులకు జ్ఞాపికలతో బహూకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీరింగ్ అధికారి మల్లిఖార్జున, జిల్లా ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారి జె.శాంతీశ్వరరావు, ఇంజనీర్ల సంఘం అధ్యక్షులు పి. లక్ష్మణ రావుతదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్: భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య వారసులుగా అందరం గర్వపడదామని వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ బ్లైండ్స్ టెక్నికల్ పర్సన్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఈసీ మెంబర్ పిన్నింటి జయకృష్ణ అన్నారు.శుక్రవారం ఇంజనీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి ఎనలేని సేవలు అందించారని, తుంగభద్ర, కృష్ణరాజ సాగరం వంటి ఎన్నో చారిత్రాత్మక కట్టడాలు సాక్ష్యంగా నిలిచాయన్నారు.తన విశిష్ట సేవలతో ఇంజనీర్ నుండి మైసూర్ కు దివాన్ గా పనిచేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 57 వినతులు

విశాలాంధ్ర పార్వతీపురం/ పార్వతీపురం టౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ స్థాయిలో మండల స్థాయిలో మొట్ట మొదటి జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం బలిజిపేట మండలంలో శుక్రవారం జరిగింది. జిల్లా అధికారులు అందరూ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో మండలాల్లో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. మండల ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై వినతులు సమర్పించారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 57 అర్జీలు అందాయి.జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సమర్పించిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారమే ధ్యేయమని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు అన్నారు. మండలంలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. మండల స్థాయి సమస్యలు మండలంలోనే పరిష్కారం కావాలని ప్రభుత్వ ఆశయమని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలగ సత్యనారాయణ, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సన్యాసి నాయుడు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.గునానిధి, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, జిల్లా కార్మిక శాఖ అధికారి కె. రామ కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా కేసుల్లో పట్టుబడిన 7 వాహనాలకు బహిరంగ వేలం



విశాలాంధ్ర-మక్కువ : సెప్టెంబర్ 15 మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో మక్కువ పోలీస్ స్టేషన్ పరిధిలో నాటు సారా వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను 7 వాహనాలకు వేలం వేస్తున్నట్లు మక్కువ ఎస్ ఐ.పైడిరాజు తెలిపారు. పట్టుబడిన 5 బైకులు 2 టీవీఎస్ ఎక్సెల్ ఈనెల శనివారం 16వ తేదీన ఉదయం 10 గంటలకు మక్కువ పోలీస్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించడమైనది ఆసక్తి కలవారు ఎవరైనా ఆధార్ తో కార్డు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చని ఎస్ఐ పైడిరాజు తెలియజేశారు.

టీడీపీ సీనియర్ నేత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అప్పయ్య పేట గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త చింతాడ సత్యనారాయణ అక్క చింతాడ లక్ష్మమ్మ గురువారం మృతిచెందిన సమాచారాన్ని తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు శుక్రవారం విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు,మండల, గ్రామ టీడీపీ నాయకులు కూడ పాల్గొని పరామర్శించారు.

రోడ్డు కిరువైపులా పిచ్చిమొక్కలు తొలగించిన పోలీస్ శాఖ

విశాలాంధ్ర-పాచిపెంట: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో పాచిపెంట ఎస్సై ప్రకృద్దేన్ ఆధ్వర్యంలో శుక్రవారం జెసిబి తో రోడ్డు కిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. పిచ్చి మొక్కలు పెరిగిపోవడం వల్ల మలుపుల వద్ద రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు వాహనాలు ప్రమాద బారిన పడకుండా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

జోగన్నా ...నీ పనితీరు భేష్..

ఎమ్మెల్యే జోగారావును అభినందించిన సీఎం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జోగన్నా నియోజకవర్గంలో నీ పనితీరు భేష్, అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్వతీపురం నియోజకవర్గ శాసనసభ్యులు అలజంగి జోగారావు కు కితాబు ఇచ్చారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి శుక్రవారం విజయనగరం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే జోగన్న మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పరిధిలో పలు అభివృద్ధి పనుల విషయమై సీఎం దృష్టికి శాసనసభ్యులు తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే ని ఆప్యాయంగా పలకరించిన సీఎం జగన్ తన దృష్టికి తీసుకు వచ్చిన నియోజకవర్గ సమస్యలపై స్పష్టమైన హామీ ఇస్తూ బాగ పనిచేస్తున్నావ్ జోగ్ అని భుజం తట్టి కితాబు ఇచ్చారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టీడీపీ నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ పాలకొండ నియోజకవర్గంలో సీతంపేట మండలం హెడ్ క్వార్టర్స్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బిడ్డిక దమయంతి నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నిరాహార దీక్షలు చేస్తూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇటువంటి సంఘటన ప్రోత్సహిస్తూ, విజన్ ఉన్న నాయకుడిని అరెస్ట్ చేపించడం అన్యాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు నిరాహార దీక్షలు చెప్పట్టారు. నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా పాలకొండ, సీతంపేట, వీరఘట్టం మరియు భామిని మండలం టిడిపి సీనియర్స్ లీడర్స్ ఖండాపు వెంకట రమణ మూర్తి, మాజీ జెడ్ పి చైర్మన్ జిల్లా పరిషత్, సామంతుల దామోదరావు మాజీ జడ్పీటిసి, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పడాల భూదేవి, వారాది సుమంత్, ఆరిక లక్ష్మయ్య మాజీ ఎంపీపీ సవర మల్లయ్య, మాజీ ఎంపీపీ, పాలక రాజబాబు మాజీ జడ్పీటీసీ, సవర కుంపే, మాజీ ఎంపీపీ, మారయ్య,మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు మాజీ సర్పంచు, పైల సత్తిబాబు , బుల్లి బాబు, వారాడ శశిధర్ నాయుడు, గుమ్మిడి సింహాద్రి నాయుడు, ముంజేటి శ్రీనారావు, ధనుంజయ, మజ్జి జైశంకర్, హిమరక ప్రసాద రావు, సవర సూర్యా రావు, సవర గంగయ్య, కరణం లచ్చుము నాయుడు సవర కూర్మారావు , తదితర ముఖ్య మైన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు యువత పాల్గొన్నారు.

నేడు సీతానగరంలో రిలేనిరాహారదీక్షలు

సీతానగరం: మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయానికి ఎదురుగా ఉన్న కొమ్మినేని భోజిలింగంలో శనివారం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లో నాలుగోరోజు రిలేనిరాహార దీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణు గోపాలనాయుడు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నియోజక వర్గ ఇంచార్జ్ బోనెల విజయ చంద్ర, మాజీ ఎమ్మెల్యే జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, నియోజక వర్గంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని తెలిపారు.దీక్షలకు హాజరయ్యేవారు నల్లచొక్కాలు ధరించి రావాలని తెలిపారు.ఈ సందర్భంగా దీక్ష శిబిరంలో పిచ్చి మొక్కలను మండల టీడీపీ నేతలు తీసి ఏర్పాట్లు చేశారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కల ఆవశ్యకత ఎంతో అవసరం

విశాలాంధ్ర-సీతానగరం: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఆవశ్యకత ఎంతో అవసరమని, విద్యార్థులు మొక్కలు నాటడంపై అవగాహన పెంచుకొని ప్రతీ చోట నాటే చర్యలు తీసుకోవాలని పర్లామిడి ఎంఎస్ స్వామినాథన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ లోని ఏజీ బి.ఎస్సీ చదువుతున్న విద్యార్థినులు పిలుపు నిచ్చారు.శుక్రవారం మండలంలోని బుడ్డిపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో రావెప్ కార్యక్రమంలో భాగంగా వారు సందర్శించి విద్యార్థులకు మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించారు. పచ్చదనం గుర్చి, పర్యావరణంలో మొక్కలు పాత్రపై వివరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థినులు సిహెచ్ అనిత, ఆర్ గ్రీవ్యా, ఎస్. స్పందనలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఢిల్లీలో అమరవీరుల స్థూప నిర్మాణంకై మట్టి సేకరణ

బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ కార్యదర్శి సూర్యారావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుమేరకు ఢిల్లీలో అమర వీరుల స్థూపం, స్మృతి వనం నిర్మాణం కోసం దేశంలోని వివిధ ప్రాంతాల నుండి మట్టి సేకరణ జరుపుతున్నామని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ కార్యదర్శి దొడ్డి సూర్యారావు వెల్లడించారు. ఎస్.కోట గాంధీ నగర్ ప్రాంతంలో బీజేపీ నేత తనకాల పార్వతి ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నా భూమి నా దేశం పిలుపులో భాగంగా నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం అనే అంశంతో ఢిల్లీలో అమరవీరుల స్థూప నిర్మాణం కోసం స్మృతి వనం కోసం ప్రతి ఇంటి నుంచి మట్టి సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ విస్తారక్ తాడేళ్ళ భూపతి రావు, మండల పార్టీ అధ్యక్షులు దాసెట్టి దాసరిది, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సింగరాయిలో 20కొత్త పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సింగరాయి సచివాలయం పరిధిలోని సింగరాయి, జగ్గయ్య పేట, అరిగిపాలెం గ్రామాలకు కొత్తగా 20 పింఛన్లు మంజూరు కాగా శుక్రవారం సింగరాయి సచివాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేసారు. సింగరాయి సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, అరిగిపాలెం ఎంపీటీసీ సభ్యులు టీవీ రమణ, అరిగిపాలెం సర్పంచ్ దుల్ల లక్ష్మి భర్త దుల్ల సన్యాసిరావు తదితరుల చేతుల మీదుగా లబ్దిదారులకు 20పింఛన్లు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకటరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్న సీఎం జగన్ ను జీవితాంతం గుర్తు పెట్టుకోవాలన్నారు. విద్య వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు. ఈ రాష్ట్రంలో జగన్ కాకుండా వేరెవరు సీఎం అయినా సంక్షేమ పథకాలన్నీ రద్దు చేస్తారన్నారు. ప్రజలు గుర్తెరిగి జగన్ ను సీఎం గా మరోసారి గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్సులు కన్నం నాయుడు, యశోద, సచివాలయం సిబ్బంది, గ్రామవాలంటీర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

చీపురుపల్లి మండలంలో నా మట్టి నాదేశం...

విశాలాంధ్ర-చీపురుపల్లి: నా మట్టి-నాదేశం కార్యక్రమం చీపురు పల్లి నియోజకవర్గం, రామలింగాపురం, పుర్రేయ వలస గ్రామాల్లో నా మట్టి నా దేశం కార్యక్రమం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ముందుగా స్వయంభూగా వెలిసిన శ్రీ మానసాదేవి నాగశక్తి అమ్మవారిని దర్శనం చేసుకుని వేదపండితుల ఆశీర్వా దం తీసుకుని దేవాలయంలో ఉన్న భక్తులను కార్యక్రమంలో భాగంగా భాగస్వామ్యం చేసి అనంతరం ఇంటింటికి తిరిగి చిటికెడు మట్టిని కలశంలో సేకరించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి అసెంబ్లీ కన్వీనర్ ఎస్‌విఎల్‌ఎన్ రాజు, చీపురుపల్లి మండల అధ్యక్షులు ఇప్పిలి నీలకంఠం, బీజేవైఎం జిల్లా ప్రధనకార్యదర్శి మన్నేపురి శ్రీనివాసరావు, పుర్రేయ వలస గ్రామ సర్పంచ్ సారిక మోహన్ రావు, సీనియర్ నాయకులు శంకర్ లాల్ శర్మ, వైస్ ప్రెసిడెంట్ వెంకట అప్పారావు, ఎస్సీ మోర్చ ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ దుక్క ఆదినారాయణ, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దన్నాన రాజేంద్ర, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తొంపల అప్పలరాజు, ఫిషర్ మెన్ సెల్ కన్వీనర్ కొమర లక్ష్మణ రణస్థలం మండల ఉపాధ్యక్షులు గురాల రఘునాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందాసు త్రినాథ్ రావు, నడుకుదిటి చిన్నబాబు, గోపిన కృష్ణారావు, తదితరలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రతీ ఇంట్లో ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్క రించడానికే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గురువారం బొబ్బిలి మండలం పక్కి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటి,ఇంటి సర్వే క్యాంపెయిన్ ఆయన ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఇంటి,ఇంటి సర్వే చేసేటప్పుడు ఉచిత వైద్యం పొందడంపై ప్రజలకు అవగాహన కల్పించే బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ విధమైన ఆరోగ్య సమస్యలు ఉన్న ఈనెల 30 నుంచి సచివాలయ పరిధిలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ద్వారా మెరుగైన వైద్య సేవలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ఇటీవల నూతనంగా మంజూరు చేసిన పింఛన్లను లబ్దిదారులకు ఆయన చే అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ,సర్పంచ్ గంట పైడిరాజు, పంచాయతీ కార్యదర్శి మధుసూదనరావు పాల్గొన్నారు.

నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-బెలగాం : నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు శుక్రవారం పార్వతీపురం మండలం పెదబొండపల్లి, ఎంఆర్ నగరం పాఠశాలల్లో పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం నియోజకవర్గ కోకో షటిల్ బ్యాడ్మింటన్ త్రో బాల్ యోగ వంటి క్రీడాంశాలలో ఎంపిక నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికల్ని స్కూల్ గేమ్స్ కార్యదర్శి డిటి గాంధీ, జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎం.వాసుదేవరావు నాయుడు ప్రారంభించారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌పోటీల్లో పాల్గొంటారని అన్నారు.

పాచిపెంటలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పాచిపెంట: మండల కేంద్రమైన పాచిపెంటలో నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు కంటి వైద్య శిబిరానికి 121 మంది హాజరై కళ్ళు తనిఖీలు నిర్వహించుకున్నారు 45 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపికచేసి ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ నిర్వహించి నేరుగా ఇంటికి తీసుకువచ్చి అప్పజెప్పనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్ మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు ఐఆర్డీఎస్ అధ్యక్షులు చిక్కాల స్వాతి శ్రీ పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

చంద్రన్న భద్రతపై పలు అనుమానాలు..!

- జగన్ తొత్తులుగా దర్యాప్తు సంస్థలు
- టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున
- చీపురుపల్లిలో కొనసాగిన రిలే దీక్షలు
- అర్ధ శిరోమండనం చేయించుకుని అభిమాని నిరసన

విశాలాంధ్ర-చీపురుపల్లి: రాష్ట్రంలో వైకాపా సాగిస్తున్న అరాచక పాలనను, జగన్ ఫ్యాక్షన్ మనస్తత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైనా ఉందని టీడీపీ జిల్లా అధ్యక్షులు, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చీపురుపల్లిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మెరకముడిదాం మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ అభిమాని శిబిరం వద్దే అరగుండు(అర్ధ శిరోముండనం) చేయించుకుని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశాడు. అనంతరం దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి నాగార్జున మాట్లాడారు. తమ అధినేతకు మద్దతుగా జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ నిలవడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు కలసి పోరాడతామని స్పష్టం చేశారు. ఎటువంటి ఆధారాలూ లేకుండానే, ఓ తప్పుడు కేసుతో అక్రమంగా ఆయన్ని అరెస్టు చేశారని తెలిపారు. కేవలం బురద వేయాలన్న ఉద్దేశంతోనే తప్ప, ఈ కేసులో అవినీతి ఎక్కడ జరిగిందో కూడా కనీసం వారు చెప్పలేకపోతున్నారని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు గత ప్రభుత్వం కట్టించలేదా, అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించ లేదా? విద్యార్థులకు శిక్షణ ఇచ్చారా, లేదా... అనే విషయాలపై ఎక్కడైనా విచారణ చేశారా? ఆడిట్ చేపట్టారా? అని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.300 కోట్లు ఇవ్వాలనుకుంటే.. ఆర్థిక, పాలనావ్యవహారాలు వంటి శాఖలకు ఫైల్ వెళ్లిన తర్వాతనే నిధులు మంజూరవుతాయని గుర్తుచేశారు. ఒక వేళ డబ్బులు విడుదలైన తర్వాత, తప్పు జరిగితే ఆ నింద అధికారుల మీదే పడుతుంది గానీ, ముఖ్యమంత్రిపై కాదని స్పష్టం చేశారు. నిజాలన్నీ దాస్తున్న సుధాకర్‌రెడ్డి.. న్యాయవాదిలా కాక వైకాపా కార్యకర్తలా పనిచేస్తున్నారని, ఆయన హైదరాబాద్ వెళ్లి ప్రెస్‌మీట్ పెట్టడమేమిటని ప్రశ్నించారు. చంద్రబాబు భద్రతపై నాగార్జున అనుమానం వ్యక్తం చేశారు. ఆయన ఉన్న సెంట్రల్ జైలు చుట్టుపక్కల కరుడుగట్టిన నేరస్తులున్నారని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నో రాజకీయ హత్యలు జైలులోనే జరిగాయని గుర్తు చేశారు. చంద్రబాబు భద్రత కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుకు ఏదైనా జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దీక్షలో మెరకముడిదాం మండలానికి చెందిన నాయకులు తాడ్డి సన్యాసినాయుడు, కెంగువ ధనుంజయ్, మండల రమణమోహన్‌రావు, పెందుర్తి సింహాచలం, సుబ్బరాజు, పిన్నింటి సన్యాసినాయుడు, చోడవరపు బంగారునాయుడు, చల్ల శ్రీరామ్, డాక్టర్ శివ, కృష్ణంరాజు, బుల్లిరాజు, కనకరాజు, రామకృష్ణ, రామకృష్ణంరాజు, బొత్స సాంబ, రామరాజు, కెంగువ నరసింహమూర్తి, సుదర్శన రావు, రెడ్డి వెంకటి, శంకరరావు, రౌతు సతీష్, సత్యనారాయణ, రెడ్డి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ హితానికి మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం

న్యాయమూర్తి కుమారి సబ్బవరపు వాణి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పర్యావరణ హితానికి మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దామని న్యాయమూర్తి కుమారి సబ్బవరపు వాణి పిలుపునిచ్చారు. గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) ఆధ్వర్యంలో ఎస్.కోట కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాలులో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, పాదరసం, సీసం, రసాయనాల రంగులు, థర్మాకోల్ వంటివి వాడి తయారుచేసిన వినాయక విగ్రహాల వలన జలవనరులు కాలుష్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. జీవవైవిధ్యం నశిస్తుందని, పర్యావరణానికి హాని కలుగుతుందని హెచ్చరించారు. మట్టివినాయక విగ్రహాలనే పూజిద్దాం అన్నారు. జియో సంస్థ వ్యవస్థాపకుడు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తదితర విగ్రహాలను పూజించి చెరువులు, నదుల్లో నిమజ్జనం చేయడం వలన జలాలు కలుషితమవుతున్నాయని, జీవజాతులు నశించిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్.కోట బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు అల్లు సత్యాజీ, కార్యదర్శి డబ్ల్యు.ఎస్.శర్మ, కోశాధికారి బి.త్రిమూర్తులు, జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ, కోర్టు సూపరింటెండెంట్ వి.సంపత్ కుమార్, కె.శ్రీనివాసరావు, కె.విజయలక్ష్మి, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరము శ్రీనివాస కాలనీ, గౌరీశంకర కాలనీ తదితర వీధుల్లో ఉచితంగా వినాయక విగ్రహాలను పంపిణీ చేసారు. చిన్నారులు హృషీకేష్, లాస్యశ్రీ పాల్గొన్నారు.

మండల వైఎస్సార్ అధ్యక్షులు గా కోట్ల ఎన్నిక

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండల మాజీ జెడ్పిటిసి, వైసిపీ సీనియర్ నేత కోట్ల వెంకటరావు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. గతంలో పార్టీ కోసం అనేక కార్యక్రమంలు చేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం సేవలు చేసిన గుర్తింపుగా పార్టీ అధిష్టానం ఈ పదవి కట్టబెట్టింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రభ తో వైఎస్సార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల వెంకటరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా 29 పంచాయతీల్లో పార్టీ బలోపేతనికి పనిచేస్తానని తెలిపారు. పదవి అప్పగించిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యాన్నారాయణకు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కోట్ల ఎంపికపై అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

తాడ్డి కుటుంబానికి చెక్ పెట్టిన అధిష్టానం

ఇప్పటివరకు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడ్డి కుటుంబీకులకే దక్కేది. గతంలో మండల పార్టీ అధ్యక్షులు గా తాడ్డి కృష్ణారావు చేశారు. ఆయన మరణం తర్వాత తాడ్డి వేణుగోపాల రావు నిన్నటివరకు అధ్యక్ష పదవి లో కొనసాగారు. పార్టీ అధిష్టానం కొన్ని పరిణామాలు దృష్ట్యా కోట్లను తెర మీదకు తెచ్చారు. కోట్ల ప్రస్తుతం పదవిలో లేకపోయినా మండలం లో కీలకంగా వ్యవహరిస్తున్నారు అందులో భాగంగా మండలంలో అన్ని పంచాయతీల్లో మంచి నేతగా ఎదగటంతో పార్టీ అధిష్టానం గుర్తించి పార్టీ పదవి కట్టబెట్టిందని కార్యాకర్తలు పలువురు తెలిపారు. ఏది ఏమైనా కోట్లకు పదవి ఇవ్వటం తో తాడ్డి కుటుంబీకులుకు చెక్ పెట్టినట్లు అయ్యిందని రాజకీయ నాయకులు పలువురు విశ్లేషణ.

వైసిపి మండల పార్టీ అధ్యక్షుడిగా జమ్ము స్వామినాయుడు

విశాలాంధ్ర-గుర్ల: వైసిపి మండల పార్టీ అధ్యక్షునిగా జమ్ము స్వామి నాయుడు నియమితులయ్యారు. మండల పార్టీ అధ్యక్షునిగా స్వామినాయుడును నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన రెండు పర్యాలు గ్రామ సర్పంచిగా పనిచేశారు. సీనియర్ నేతగా ఉన్న స్వామినాయుడుకు మండల పార్టీ బాధ్యతలు అధిష్టానం అప్పగించింది. తమకు అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారా యణకు, పార్టీ అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు, ఎంపి బెల్లాన చంద్రశేఖరకు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జడ్పిటిసి శీర అప్పలనాయుడుకు, ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ, పార్టీ విజయమే లక్ష్యంగా చిత్త శుద్ధితో పనిచేస్తానన్నారు.

ఏపీపీఈసెట్ కౌన్సిలింగ్ కమిటీ రాష్ట్ర మెంబరుగా డా. భార్గవ రామ్ నియామకం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఏపీపీఈసెట్ 2023-24 అడ్మిషన్ కమిటీ రాష్ట్ర మెంబరుగా డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ అయినటువంటి డాక్టర్ ఆదిరెడ్డి భార్గవ రామ్ నియమించబడినట్లుగా నియామక పత్రాన్ని ఏపీఎస్హెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమ చంద్రారెడ్డి, ఏపీపీఈసెట్ కన్వీనర్ డాక్టర్ పీపీఎస్ పాల్ కుమార్ శుక్రవారం అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాల యాజమాన్యం డాక్టర్ వరలక్ష్మి, డైరెక్టర్ కొలపర్తి రాజేంద్ర ప్రసాద్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటరమణ, వరలక్ష్మి స్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించండి

గడప గడపకు..లో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అందరికీ మేలు చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. ఎస్.కోట పట్టణంలోని 2వ గ్రామ సచివాలయం పరిధిలో 264వ రోజు 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం' శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే కడుబండి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలన, గత టీడీపీ ప్రభుత్వ పాలన వ్యత్యాసాలను గుర్తించాలన్నారు. సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అట్టడుగు స్థాయిలో ప్రతి ఒక్క పౌరునికి నేరుగా చేర్చే ప్రతినిధిగా భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గడపను సందర్శించడం ద్వారా ప్రజల సాధక బాధకాలు క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నానని, ప్రజల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు రావాలంటే మళ్ళీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, పునిగిరి ట్రస్ట్ చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, పోతనపల్లి వెంకటరావు, జె.సి.ఎస్ మండల ఇంచార్జ్ వాకాడ సతీష్,ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, కోసూరి భారతి, కొఠాని ఈశ్వరి, పాపారావు, అప్పారావు, ఎస్.కోట తలారి అనంత, ఆవాల కృష్ణ, సరిపల్లి గణేష్, సీతంపేట అప్పల నత్యం, మోపాడ కోటి, సిమ్మ నాగరాజు, ఈశ్వర అప్పల నాయుడు, బెలగాం సంతోష్, పుణ్యగిరి డైరెక్టర్ ఈశ్వరరావు, కదారి జయశంకర్, సీతారాంపురం ఎంపీటీసీ సన్యాసప్పడు తదితరులు పాల్గొన్నారు.

గరుగుబిల్లి పీహెచ్‌సీ ని డిఐఒ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గరుగుబిల్లి/బెలగాం: గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు శుక్రవారం సాయంత్రం తన సిబ్బందితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు పరిశీలించి ఏ విధమైన వైద్య సేవలు అందిస్తున్నారు, రాత్రి సమయాల్లో ఏ విధమైన అత్యవసర చికిత్స అవసరమైన కేసులు నమోదవుతున్నాయి, అందుకు అవసరమైన మందులు తదితర అవసరమైన వారి వివరాలపై సిబ్బందిని ఆరా తీసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ చికిత్స కొరకు వచ్చిన రోగులతో మాట్లాడి వారి అనారోగ్యానికి గల కారణాలను తెలుసుకొని వారికి ఏ విధమైన చికిత్స వైద్య సిబ్బంది అందజేశారో పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో పాముకాటుకు గురైనవారు, తీవ్రమైన జ్వరాలతో ఉన్నవారు ఆసుపత్రికి వచ్చే అవకాశం ఉన్నందున రాత్రి వేళల్లో సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఆరోగ్య కార్యాలయ డెమో వై. యోగీశ్వరరెడ్డి, సూపర్ వైజర్ జయగౌడ్ ఉన్నారు. .

చంద్రబాబు అక్రమ అరెస్టు వ్యతిరేకిసూ వీర మహిళల దీక్ష

విశాలాంధ్ర-మక్కువ: మక్కువ మండలంలో ఏ వెంకంపేట గ్రామ పంచాయతీలో శుక్రవారం టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ మక్కువ మండలంలో వెంకంపేట గ్రామంలో మాజీ టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ప్రతినిధి పెంట తిరుపతిరావు ఆధ్వర్యంలో శుక్రవారం రెండో రోజు నిరాహారదీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగులు దెబ్బ గడ్డ కోన గోపాలపురం చెముడు మక్కువ మార్కొండ పొట్టి అనేక గ్రామాల నుంచి వీర మహిళలు అందరూ సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు చేశారు జగనన్న పరిపాలనలో అవినీతి రాజ్యమేలుతుంది నీతి నిజాయితీకి తావలేదు మాజీ ఎంపీపీ ప్రజాప్రతినిధి ఎండ తర్వాత ఆరోపించారు అన్ని పంచాయతీ నుంచి వీర మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని, కక్ష సాధింపు చర్యలు మానుకుని, అభివృద్ధిపై దృష్టి సారించాలని డిమాండ్ చేయాలని కోరడమైనది.. మండలంలో అన్ని పంచాయతీల సర్పంచి, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీ, సర్పంచిలతో పాటు ప్రజలు, అభిమానులు, కార్యక్తలు వందల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాలూరు నియోజవర్గం బొంజిదేవ్. మాజీ ఎంపీపీ పెంట తిరుపతి నాయుడు ఎంపీటీసీ తెళ్ళ పోలి నాయుడు మాజీ సర్పంచ్ దేవకి పరమాంస బుజ్జి నాయుడు మేలాపు శ్రీనివాసరావు గుల్లపల్లి సింహాచలం అక్కిన రాము వివిధ గ్రామాలు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అవంతిస్ సెయింట్ దెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీ లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకులు

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక గరివిడి,అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీ లో శుక్రవారం మధ్యాహ్నం ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ గారు ముందుగా సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ రోజురోజుకీ మారుతున్న సాంకేతిక విప్లవంలో బావి ఇంజనీర్ల పాత్రను,స్వయం ఉపాధి అవకాశాలు గూర్చి విద్యార్థులకు వివరించారు,ఇంజనీరింగ్ ప్రతిభతో అసాధారణ విజయాలు సాధించిన వారిలో భారత జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య మొదటి వారిని తెలిపారు,మరియు ఇంజనీరుగా మన దేశ ఖ్యాతిని నలుదిశలా చాటారని తెలిపారు.అలాగే ఈ రంగంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించి ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణాలను కూడ ఆవిష్కరించారు అని తెలిపారు.మరియు సమాజాన్ని సమర్థవంతంగా, సౌకర్యవంతంగా నిర్మించడంలో ఇంజనీర్లు బాధ్యతాయుతంగా ముఖ్యపాత్ర పోషించాలని కోరారు.ఈ సందర్భంగా వైస్.ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ గారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాల కోసం అర్థించడమే కాకుండా, అనేకమంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు సృష్టించే సాయికి ఎదగాలని కోరారు.సమాజంలో ఉపాధ్యాయుల తర్వాత ఇంజనీర్లకి ఎక్కువ బాధ్యత ఉందని విషయాన్ని తెలియజేశారు.మనిషి మేధస్సుకు శాస్త్రీయత తోడైతే మహా అద్భుతాలు సృష్టించవచ్చని నిరూపించిన ఘనుడు సర్ మోక్షగుండం విశ్వేశ్వర య్య అని తెలిపారు. అలాగే ఈ సందర్భంగా కాలేజీలో బీటెక్ మెకానికల్ విద్యార్థులకు "ఇంటర్లింకింగ్ ఆఫ్ %FEM&ANSYS% విత్ ఎర్రర్ ఎనాలిసిస్" పైన టెక్నికల్ వర్క్షాప్ నిర్వహించారు.ఈ వర్క్ షాప్ కు రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ జె. బాల భాస్కర్,విశాఖపట్నం నుండి విచ్చేశారు.మరియు ఈ వర్క్షాప్ రెండు రోజులు నిర్వహించబడుతుందిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.వో జి.అనిల్ కుమార్,వివిధ విభాగాతిపతులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకే మట్టి ప్రతిమలు

విశాలాంధ్ర-భోగాపురం: పర్యావరణ హితంగా మట్టి ప్రతిమలతో వినాయక చవితి నిర్వహిద్దామని కొంగవానిపాలెం ప్రాథమిక పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్ల వెంకటేష్ పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులతో మట్టితో వినాయకుని ప్రతిమలను వివిధ భంగిమలలో తయారుచేయించి వాటి ప్రాధాన్యం గురించి అవగాహన కల్పించారు. ప్లాస్టర్ పారిష్ తో చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి హానికలుగుతుందని, తద్వారా జీవ వైవిధ్యం దెబ్బతింటుందన్నారు. దీనిపై ప్రజలందరికి అవగాహనా కల్పించి, చైతన్య పరిచేందుకు పర్యావరణ హితమైన మట్టి గణపతి ప్రతిమలను విద్యార్థులు అందరితో తయారుచేయించి ప్రదర్శించి ప్రేరణ కలిగించామన్నారు. ఈ భూగోళం సమస్త జీవరాశి కు చెందినదని, ఏ జీవికి హాని కలగకుండా పర్యావరణ హితంగా మనం జీవించాలన్నారు. పర్వదినాలను పర్యావరణానికి హాని కలుగకుండా అందరు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. రాజేశ్వరి, పి.శివ ప్రసాద్, జి. మిన్నారావు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర-గజపతినగరం: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు మద్దతుగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ గజపతినగరంలో తమ పార్టీ కార్యాలయం ఆవరణలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు భవిష్యత్తుకు హామీ ఇచ్చిన చంద్రబాబుకు అండగా నిలబడడానికి నేను సైతం అంటూ బాబుతో నేను సంతకాల కార్యక్రమం జరిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇల్లాపు కృష్ణ నత్యవతి లంక సత్యనారాయణ లంక చిన్నం నాయుడు మిత్తి రెడ్డి ఈశ్వరరావు కర్రి సత్యనారాయణ పిన్నింటి లక్ష్మీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గంట్యాడ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై గ్రామాలలో విస్తృత ప్రచారం జరిపి ప్రజలకు అవగాహన కల్పించాలని గంట్యాడలో ఎంపీపీ పీరు బండి హైమావతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బానోజీ రావు అధ్యక్షతన జగనన్న సురక్ష పై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్బంగా ఎంపీపీ హైమావతి మాట్లాడుతూ ప్రజల ముంగటనే వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భానోజీ రావు ఐసిడిఎస్ పిఓ ఉమాభారతి పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ వెంకటేష్ డాక్టర్ జగదీష్ ఎంఈఓ వెంకట్రావు జేసీసీ కన్వీనర్ రామసూర్యం ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు మహిళా సంరక్షణ పోలీసులు తదితరులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

మూడో రోజు కొనసాగుతున్న రిలే నిరసనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం నియోజకవర్గ టిడిపి నాయకులు చంద్రబాబు అరెస్టు నిరసనగా మూడో రోజు కొనసాగుతున్న బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న రిలే నిరసన దీక్షలు . ఈ సందర్భంగా స్థానిక అశోక్ బంగ్లా టిడిపి కార్యాలయం వద్ద నల్ల కండువాళ్ళతో నిరసన తెలుపుతూ మరోపక్క చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా ప్రజల ద్వారా సంతకాల సేకరణ ఫ్లెక్సీ పై చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని విడుదలచేసిన వరకు ఈ నిరసన దీక్షలు కొనసాగుతాయి ఆయన పైన మోపిన మోసపూరితమైన కుట్ర అందులో భాగంగానే అరెస్ట్ చేయడం జరిగింది. ఈ ముఖ్యమంత్రి ఏ ముఖం పట్టుకొని విజయనగరం వస్తున్నారన్నారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు మరి గుంపులు గుంపులుగా తిరగకూడదన్నారు. కలెక్టర్, జిల్లా ఎస్పీ వైసీపీ నాయకులకు తొత్తుగా మారాలను అనుకుంటున్నారా లేదా ఒక ప్రభుత్వ అధికారులుగా వ్యవహరించాలనుకుంటున్నారా అనేది ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు పట్టణ అధ్యక్షులు ప్రసాద్ కార్యదర్శి బంగారు బాబు విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోరిలాయుడు తదితర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమఅరెస్టును ఖండిస్తూ టీడిపి, జనసేన నేతల రిలే దీక్షలు

విశాలాంధ్ర-బలిజిపేట: చంద్రబాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటంకోసం మేము సైతం రిలే నిరాహారదీక్షలలో భాగంగా మూడోరోజు శుక్రవారం నియోజక వర్గంలోని టీడీపీ, జనసేన నేతలు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని నల్ల బట్టలు వేసుకొని బలిజిపేట మండల కేంద్రంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.టీడీపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వారంతా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ తీరును, సీఎం జగన్ తీరుపై వారు మండిపడ్డారు. వర్గాలవారు పాల్గొంటూ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తుతున్నారని తెలిపారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈరిలే నిరాహార దీక్షలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. నియోజక వర్గం ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, జన సేన రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరి లు మాట్లాడుతూ అక్రమ అరెస్టును ఖండిస్తూ తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొదటిసారి జనసేన నాయకులు పాల్గొని మద్దతు పలకడం గమనార్హం. నియోజకవర్గంలోని మూడు మండలాల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి నిరసనలో పాల్గొంటూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడు అరెస్టు తీరును అన్ని వర్గాల ప్రజలు చూసారని, త్వరలోనే బుద్ధి చెబుతారని తెలిపారు.ఈకార్యక్రమంలో మూడు మండలాల నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పగడ్బందీగా నిర్వహించాలి : ఎంపీపీ దొగ్గ

విశాలాంధ్ర-వేపాడ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు సూచించారు. మండల పరిషత్తు సమావేశ మందిరంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష యాప్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఏ యన్ యం లు, యం యల్ హెచ్ పి లు, రెండు బృందాలుగా ఏర్పడి సర్వేను పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ నెల 30 నుండి వచ్చే నెల 20వరకు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో భారీఎత్తున ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నందున ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనవలసిందన్నారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ధరణి మాట్లాడుతూ రూపొందించిన టూర్ ప్రోగ్రాం ప్రకారం వైద్య సిబ్బంది విధిగా విధులకు హాజరు కావాలన్నారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు డుమ్మ కొడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో తాసిల్దార్ ప్రసన్నకుమార్, మండల విద్యాశాఖ అధికారి బాల భాస్కరరావు, జే సి ఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, సి హెచ్ ఒ అంజనేయులు, హెచ్ ఎస్ రమణ, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

బేబీనాయన రిలే దీక్షకు విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమ అరెస్ట్, పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల దాడులకు నిరసనగా పార్టీ అధిష్టానం ఆదేశాలమేరకు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా శుక్రవారం నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌లో నియోజక వర్గ ఇంచార్జ్ బేబినాయన ఆదేశానుసారం నియోజక వర్గంలో గలతెర్లాం, బాడంగి, రామభద్రపురం, బొబ్బిలి మండలాలతో కలిపి బొబ్బిలి పట్టణంలో గల రాష్ట్ర తెలుగు యువత కమిటీ సభ్యులు, విజయనగరం పార్లమెంటు తెలుగు యువత కమిటీ సభ్యులు,4మండలాల మరియు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు, తెలుగు యువత కమిటీ కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి బాబుతో నేనుకార్యక్రమంలో భాగంగా సామూహిక రిలే నిరాహార దీక్ష చేపట్టా రిలే నిరాహార దీక్షకు మద్దతుగా నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా టిడిపి మాజీ ఎమ్మెల్యేతెంటు.లక్ష్మంనాయుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బేబినాయన లు చేపట్టారు.

విశాలాంధ్ర

శనివారం 16, సెప్టెంబరు, 2023

జగనన్న ఆరోగ్య సురక్షతో అత్యుత్తమ వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జగన్నాథరావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం : జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కార్యక్రమంలో భాగంగా చిలకల పల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు పాల్గొని పలు సూచనలు చేశారు. ప్రతీ కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించ డానికి ప్రజలందరికీ ఇంటి వద్దే వైద్య పరీక్షలు, ఉచిత వైద్య సలహాలు, ఉచిత మందులు అందించి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడం జగనన్న ఆరోగ్య సురక్ష ఉద్దేశ్యమని, వీటికి సంబంధించి వైద్య శిబిరాలు ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభ మవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ లో భాగంగా మొదటి దశలో వైద్య శిబిరం నిర్దేశిత గ్రామంలో ఏర్పాటు తేదీకి 15 రోజుల ముందుగానే ప్రతీ ఇంటికి వాలంటీర్స్ గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు సంద ర్శించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించుట జరుగుతుందని, రెండవ దశలో ఇంటింటికి ఆరోగ్య సర్వేలో ప్రతీ గ్రామ/వార్డ్ సచివాయంలో ఎఎన్ఎమ్ మరియు ఆశాలు ఒక బృందంగా, సిహెచ్ఓ లు, ఆశా కార్య కర్తలు మరొక బృందంగా ఏర్పడి ప్రతీ ఇంటినీ సర్వే నిర్వహించింది ఇంటి వద్ద 7 రకాల వైద్య పరీక్షలు బీపీ, మధు మేహం, రక్తహీనత, మూత్రం, మలేరియా, డెంగ్యూ, కఫం పరీక్షలు నిర్వ హించి వ్యాధి గ్రస్తులను తనిఖీ చేసి పేర్ల జాబితా తయారుచేస్తారు. మూడవ దశలో ఈ నెల 30 నుండి ప్రారంభం కానున్న వైద్య శిబిరాలను 2 లేదా 3 రోజుల ముందే సంసిద్ధం చేస్తారు. క్యాంప్ తేదీ, సమయం, వైద్య నిపుణుల వివరాలు, ఉచిత పరీక్షలు గురించి చెప్పి ఆయా జాబితా లో గల రోగులను తర లించాలి. నాల్గవ దశలో తహ శీల్దార్లు, ఎంపిడిఓలు, వైద్యాధికారులు బృందంగా ఏర్పడి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తారన్నారు. రోగులకు, వైద్య నిపుణులకు సౌక ర్యాలు అందుబాటులో ఉంచి, మందులు, పరీక్ష కిట్లు ఏర్పాటు చేయ వలసి ఉంటుంది. ఐదవ దశలో రోగులకు మందులు అందించడం, ఆరోగ్య సేవలు లభించే నెట్ వర్క్ ఆసుపత్రులు వివరాలు, పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ సర్వే లో గుర్తించిన ఆరోగ్య వివరాలు జెఎఎస్ యాప్ లో నమోదు చేయాలని,ఆరోగ్యశ్రీ యాప్ పై అవగాహన కల్పించి డౌన్లోడ్ చేయించా లన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్ పిటిసి అలజంగి రవికుమార్, సర్పంచ్ అల జంగి. సుందరరావు ప్రసంగిస్తూ అందరూ సమన్వ యంతో కృషి చేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. అనంతరం వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ డి.కిరణ్మయి, పంచాయతీ సెక్రటరీ ఎ.రామకృష్ణ, ఆరోగ్య కార్యాలయ డెమో యోగీశ్వర రెడ్డి, సిహెచ్ఓ ఎస్వి. రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభం చరిత్రాత్మకం : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగర పరిధిలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభం కావడం చరిత్రాత్మక విషయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. శుక్రవారం గాజులరేగలో నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వ వైద్య కళాశాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. అంతకుముందు వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సంఘీభావంగా నగరంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ జరిగింది. వైసిపి నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి స్వగృహం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీలో వేలాదిమంది కార్యకర్తలు పాల్గొని థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. దీంతో నగరం అంతా సందడి వాతావరణం నెలకొంది. పుర వీధుల గుండా సాగిన బైక్ ర్యాలీ గాజులరేగలోని ప్రభుత్వ వైద్య కళాశాల వద్దకు చేరింది. ఈ సందర్భంగా బైక్ ర్యాలీని ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లనాటి కల సాకార మైందని అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు కావాలని ఎన్నో ఏళ్లుగా తాము చేస్తున్న కృషి ఫలించిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా వైద్య కళాశాల ప్రారంభోత్సవం కావడం చరిత్రలో నిలిచిపోయే అంశమని అన్నారు. అందువల్లనే వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియ జేసారని అన్నారు. ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కాపు నేస్తం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - బెలగాం : కాపు నేస్తం ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని శని వారం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని బిసి కార్పొరేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్. గడ్డెమ్మ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కాపు నేస్తం పథకం క్రింద 1520 మంది ఆర్థిక సహాయం పొందుతారని ఆమె పేర్కొన్నారు. కాపు నేస్తం క్రింద ఏడాదికి రూ.15 వేలను ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఆమె వివరించారు. ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఉద్యోగుల స్పందనకు 12 దరఖాస్తులు

విశాలాంధ్ర - బెలగాం : ఉద్యోగుల స్పందనకు వచ్చే వినతులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఉద్యోగులు వివిధ అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జీత భత్యములు, ఇంక్రిమెంట్లు, బదిలీలు, పదోన్న తులపై, తదితర సమస్యలపై అర్జీలు అంద జేశారు. ఉద్యోగుల గ్రీవెన్స్ కు 12 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు పాల్గొన్నారు.

మహిళా మార్ట్ సందర్శన

విశాలాంధ్ర - గరివిడి : గరివిడి లో ఉన్న మహిళా మార్ట్ ని నాబార్డ్ టీం డిడి ఎమ్. నాగార్జున, డిఆర్డిఏ ఏపీడి కె.సావిత్రి సందర్శించడం జరిగింది, అలాగే మహిళ మార్ట్ ఎలా నడిపిస్తున్నారు అని మార్ట్ కమిటీ సభ్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంకి బంగారమ్మ, రవి హాజరు అయినారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని ముచ్చర్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గజపతినగరం జడ్పిటిసి గార తౌడు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్య క్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక వైసీపీ నాయకులు బూడి వెంకట్రావు బెల్లాన త్రినాధరావు ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ మరుపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - తెర్లాం : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ అధ్యక్షతన సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయం కన్వీనర్లతో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగమై విజయవంతం చేయుట కొఱకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజల వద్దకు సకల వైద్య సదుపాయాలతో మెరుగైన చికిత్స అందించడానికి ఇప్పటికే ఐసిడిఎస్ సిబ్బందికి, సచివాలయం వ్యవస్థ ద్వారా వాలంటీర్లకు, ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్పి, సమావేశాలు నిర్వహించి, ప్రతీ గృహానికి వెళ్లి సర్వేలు నిర్వహించి, ఆరోగ్య నివేదికలను సచివాలయంలో నిర్వహించిన షెడ్యూల్ నాటికి ఆరోగ్య నివేదికలు సమర్పించాలని ఆదేశించడం జరిగిందని, దానిలో భాగంగా కార్యక్రమం విజయవంతం అవ్వడానికి ప్రతీ సర్పంచ్, ఎంపీటీసీ, సచివాలయం కన్వీనర్ల యొక్క సహాయసహకారాలు అవసరం ఉన్నాయి కావున కార్యక్రమంలో నిర్వహిస్తున్న అంశములపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించి భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. ఈ విషయమై ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, సచి వాలయం కన్వీనర్ల, గృహసారదులు గ్రామాలలో విరివిగా ప్రచారం చేసి ఎటువంటి ఆరోగ్య సమస్య వున్నా పరిష్కరించుకోడానికి సూచనలు చేయాలని కోరడం జరిగింది. తదుపరి సర్పంచులు, ఎంపీటీసీలు ఈ మహోత్తరమైన కార్యక్రమంలో ప్రత్యక్షం గాను మరియు పరోక్షంగాను పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంలో భాగస్వాములు అవుతాం అని తెలపడం జరిగింది.

మర్యాదపూర్వకంగా సీఎంను కలసిన డీసీసీబీ చైర్మన్

విశాలాంధ్ర - వేపాడ : విజయనగరంలో మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి శుక్రవారం విచ్చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డిని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చినరాము నాయుడు రెండు భుజాలను సీఎం జగన్మోహన్ రెడ్డి గట్టిగా పట్టుకొని ఆరోగ్యం ఎలా ఉందన్న అని ఆప్యాయంగా అడిగారు. ఆరోగ్యం బాగా చూసు కోవాలని ఎటువంటి అవసరం ఉన్నా నన్ను కలసి మంచి వైద్యం పొందాలని సీఎం కోరారు. ప్రస్తుతం నా ఆరోగ్యం బాగానే ఉందని, మీ ఆశీస్సులు ఉన్నంత వరకు ఎటువంటి సమస్యలు ఉండవని, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నాకు అన్ని విధాలా అండగా ఉంటున్నారని చెప్పడంతో జగన్ సంతోషం వ్యక్తం చేసారు. సీఎం ను కలిసిన వారిలో చినరామునాయుడుతో పాటు ఎమ్మెల్యే కడుబండి, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు తదితరులు ఉన్నారు.

వ్యాపారస్తులు సకాలంలో పన్ను చెల్లించండి

విశాలాంధ్ర - జామి : వ్యాపారస్తులు సకాలంలో రిటర్న్ దాఖలు చేసి సకాలంలో పన్నులు చెల్లించి ప్రభుత్వం నకు సహకరించండని జియస్టీ సహాయ కమిషనర్ (స్టేట్) గంటనపల్లి అచ్చయ్య వ్యాపారస్తులు లను కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన జామిలో వున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయం ప్రాంగణంలో జియస్టీ చట్టంలోని మార్పులు పై వర్తకసంఘం, అకౌంటెంట్స్కు అందరితో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ జియస్టీ అచ్చయ్య మాట్లాడుతూ లైసెన్స్ రిజిస్ట్రేషన్ తీసుకొనేవారు ఎ నిబంధనలు పాటించాలి, రిటర్న్ దాఖలు చేసినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. ప్రతి వ్యాపారస్తుడు సకాలంలో వృత్తి పన్ను చెల్లింపు చెయ్యాలని కోరారు. ఈసమావేశంలో వ్యాపారస్తులు సందేహాలును నివృత్తి చేసారు. ఈసమావేశంలో జియస్టీ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వరరావు, జియస్టీ సిబ్బంది ఆనంద్, శంకర్రావు, సత్యనారాయణ, మధు మరియు పలువురు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజినీర్ల దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ గురజాడలో ఇంజినీర్ల దినోత్సవ వేడుకలును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సర్ మోక్షగుండం విశ్వేశ్వ రాయ చిత్రపటమునకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జవ హర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం గురజాడ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. కే. వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ, మెద్దన హళ్లి అనే గ్రామంలో మైసూర్ నందు భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వ రాయ 1860 వ సంవత్సరం లో జన్మించారు అని, అతను ఒక మంచి విద్యావేత అని అన్నారు. వరదలను అదుపు చెయ్యడానికి అవసరమైన యంత్రాంగాన్నితయారుచేయడంలో అతను దిట్ట అని తెలిపారు. విశాఖపట్నంను పోర్ట్ ట్రస్ట్ నుండి రక్షించడానికి కృషి చేశారన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ లను అంది పుచ్చుకుని ఉన్నత ఫలితాలను రాబట్టుకో వాలన్నారు. సివిల్ ఇంజనీర్ల సృజనాత్మకతతోటి మంచి అద్భుతాలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగాహాజరైనటువంటి ఐ ఎస్ ఎన్.రాజు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ (నీటిపారుదల శాఖ) ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో సివిల్ ఇంజనీర్ల పాత్ర చాల కీలకమని, మేరుగైన ఆలోచనల ద్వార మంచి ఫలితాలు పొందవచ్చునని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. కే. శ్రీకుమార్ మాట్లాడుతూ, కృష్ణ రాజసాగర్ డ్యామ్ ను నిర్మించినది సర్ మోక్షగుండం విశ్వేశ్వ రాయ అని, ఆయన నిర్మించిన అద్భుతమైన కట్టడాల్లో ఇదోకటని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అద్భుతమైన కట్టడాలు నిర్మించే అవకాశం వుందన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ కె. శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ, భావి తరాలకి వుపయోగపడే విధంగా, దేశ అభివృద్ధికి వుపయోగ పడే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమము నిర్వహణకు అన్నీ విధాలుగా సహకరించిన యూని వర్సిటీ అధికారులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రొఫెసర్. కే. బాబులు, ఆర్. గురునాథ, డాక్టర్.బి. నళిని , డాక్టర్ ఎంహేమ, కె శ్రీనివాసరావు, ఎల్. హరి ప్రకాష్,టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధునిక సేద్య విధానాలు పాటించటం ద్వారా అధిక దిగుబడులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఆధునిక సేద్య విధానాలు పాటిం చటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసా యాధికారి కె.రవీంద్ర అన్నారు. మండలంలోని తిమిడి గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. 7వ వారం ఈషా ప్రయోగంలో భాగంగా కీటకాలను నెట్ సహాయంతో సేకరించి వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. వాటిని మిత్ర, శత్రు కీటకాలుగా విభజించారు. అలాగే శత్రు కీటకాలు వలన కలిగే హాని గురించి వెల్లడించటంతో పాటు వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు వివేక్, రవి, భాస్కర్, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శాంతియుత నిరసనలను అడ్డుకోవడం దురదృష్టకరం

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సీఎం జగన్ విజయనగరం పర్యటన సందర్భంగా శాంతియుతంగా జనసేన శ్రేణులు చేస్తున్న నిరసనలను పోలీసుల సాయంతో రాష్ట్ర ప్రభుత్వం అణిచివేయడం దురదృష్ట కరమని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొ న్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ చర్యలు నిరంకు శత్వానికి నిదర్శనమన్నారు. పాలవలస యశస్వి, వడాల అరుణ, తుమ్మిలక్ష్మీ, మాతా గాయిత్రి తదితర జనసేన మహిళ నేతలను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. మహిళల పట్ల జగన్‌కి వున్న గౌరవానికి ఈ అరెస్టులు నిదర్శనమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా మోసపూరిత మాటలతో మభ్యపెడుతున్నారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్న నేతలను అరెస్టు చేస్తున్నారని ధ్వజమెత్తారు. హామీలు అమలు చేయడం చేతకాక జనం కోసం పోరాటం చేస్తున్న వారిని అణచివేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఈ పాలకులకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 3వ రోజు రిలే నిరాహార దీక్షలో జామి మండల టీడీపీ నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణ మాట్లా డుతూ ఈ ప్రభుత్వం కేవలం కుట్రతోనే చంద్రబాబు నాయుడును అరెస్టు చేయించిందన్నారు. చంద్రబాబు నాయుడుకు పవన్ కళ్యాణ్ మద్దతు పలికి రెండు పార్టీలు కలిపి పోటీ చేస్తాయని చెప్పడంతో వైసీపీ నెత్తిపై పిడుగు పడినట్టు అయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీకి చుక్కలు చూపించేందుకు అంత సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కాగా టీడీపీ రిలే దీక్ష కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు రామకోటి, టిడిపి నాయకులు చంద్రశేఖర్, రామసత్యం, మంగరాజు లగుడు రవికుమార్, రెడ్డి పైడిబాబు, భారతి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో హెటిరో లాబ్స్ లిమిటెడ్ జాబ్ మేళా

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక తోటపాలెం లో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం హెటిరో లాబ్స్ లిమిటెడ్ కంపెనీ తో జాబ్ మేళా ను నిర్వహించారు. ఈ మేళాకు 300 మంది అభ్యర్థులు ఎంఎస్సీ కెమిస్ట్రీ, బిఫార్మసీ, బిఎస్సీ కెమిస్ట్రీ, డిప్లొమా మెకానికల్ మరియు ఐటీఐ ఫిట్టర్ తదితర వారంతా హాజరు అయ్యారు. హెటిరో లాబ్స్, నక్కపల్లి, విశాఖపట్నం జిల్లా హెచ్ ఆర్ టీమ్ వంశీ హెచ్ ఆర్ ఎక్జిక్యూటివ్ మనోజ్ - సీనియర్ ఆఫీసర్, నరసింహ హెచ్ ఆర్ ఆఫీసర్, మణి కంఠ - హెచ్ ఆర్ ఆఫీసర్ అభ్యర్థులకు వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ చేసి 102 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ కార్య క్రమంలో అభ్యర్థులకు కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు మాట్లాడుతూ అన్నిటికన్నా ఎక్స్పీరియన్స్ ముఖ్యం కావున ఈ అవకా శాన్ని వినియోగించుకొని బాగా ఇంటర్వ్యూ ముగించుకొని ఉద్యోగం సంపాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి.సాయి దేవ మణి, ప్లేస్మెంట్ ఆఫీసర్. ఎం.ఉదయ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ అధికారి బి.సూరపునాయుడు పాల్గొన్నారు.

క్రీడా సామాగ్రి వితరణ

విశాలాంధ్ర - తెర్లాం,బాడంగి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గొర్లె బంగారునాయుడు తన స్వంత డబ్బులు 30వేల రూపాయలుతో సాఫ్ట్ బాల్ క్రీడా సామాగ్రి కొని ప్రధానో పాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ ద్వారా సాఫ్ట్‌బాల్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విడి స్వంత డబ్బులుతో క్రీడా సామాగ్రి కొనడం అభినందించదగ్గ విషయమని వీటిని ఉపయోగించుకొని విద్యార్థులు స్టేట్, నేషనల్ విజేతలుగా ఎదిగి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, యు.రామారావు, ఏఈ శ్రీరామమూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

రక్త దాతలే ప్రాణదాతలు : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ప్రాణా పయా స్థితిలో ఉన్నవారిని రక్షించేందుకు రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని శాసన సభ్యులు అలజంగి జోగారావు అన్నారు. శుక్రవారం ఇంజనీర్స్ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పంచాయితీ రాజ్ కార్యాలయ ఆవరణలో ఇంజనీర్ల ఆధ్వర్యాన నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని శాసన సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కంటే రక్తదానం మిన్న అని అన్నారు. సామాజిక సేవా భావంతో ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకురావాలని కోరారు. యువత స్ఫూర్తిగా తీసుకొని ప్రజల్లో రక్తదానం పై చైతన్యం తీసుకురావాలన్నారు. అపోహలను వీడి ప్రతీ ఆరు నెలలకు రక్తదానం చేయడం వలన ఆరోగ్యంతోపాటు స్వీయసంతృప్తి పొందవచ్చని తెలిపారు. మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహించి జిల్లాలో రక్త నిల్వలు పెంచవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. రక్త దానం ప్రాణదానంతో సమానమని అన్నారు. యువత రక్తదానం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. పంచాయతీరాజ్, సమాచార పౌర సంబంధాల శాఖ, ఇతర శాఖల అధి కారులు, సిబ్బంది రక్తదానం చేశారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అభినందించారు. జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి జి.మల్లికార్జున రావు, డా, ఎమ్.వి.జి.కృష్ణా జీడి ఎమ్ అండ్ హెచ్ఓ డా,బగాది జగన్నాథరావు, జి .గంటా చంద్రమౌళి, డిఈ లు లక్ష్మణరావు, రత్నకుమార్, లోకనాథం, వైద్యులు పి.అప్పారావు, ఎమ్.మధు, వి.సి.హెచ్.నాయక్, పి.వి.జ్యోతి, జిల్లా అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగశాలలను ఆసక్తిగా తిలకించిన సిఎం

విశాలాంధ్ర - విజయనగర : ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన వివిధ ప్రయోగ శాలలను, రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఆసక్తిగా తిలకించారు. ప్రొఫెసర్లు చెప్పిన విషయాలను ఆయన విద్యార్థి తరహాలో విని, సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి ముందుగా తిలకించారు. విజయనగరం వైద్య కళాశాలతోపాటు రాష్ట్రంలో శుక్రవారం సిఎం ప్రారంభించిన మిగిలిన నాలుగు వైద్య కళాశాలలకు సంబంధించిన విశేషాలను ఇక్కడ ప్రదర్శించారు. వీటికి సంబంధించిన వివరాలను రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విటి కృష్ణబాబు, ఎపిఎంఎస్ఐడిసి ఎండి మురళీధర రెడ్డి, సిఎంకు వివరించారు.అనంతరం స్కిల్ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. వివిధ వైద్య పరమైన అంశాలను ప్రొఫెసర్లు సిఎంకు ప్రయోగపూర్వకంగా చేసి చూపించారు. గుండెపోటు వచ్చినప్పుడు చేయాల్సిన అత్యవసర ప్రథమచికిత్సను అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీసౌజన్య వివరించారు. చిన్నపిల్లలు పొరపాటున ఏమైనా వస్తువులను మ్రింగినప్పుడు అవి గొంతులో చిక్కుకొని ప్రమాదకరమైన స్థితికి చేరుకున్న సమయంలో చేయాల్సిన అత్యవసర చర్యలను, చికిత్సను అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.లక్ష్మణరావు నమూనా బొమ్మలద్వారా ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అదేవిధంగా బేసిక్ లైఫ్ సపోర్టు విధానాలగురించి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ నాయుడు తెలిపారు. బయో కెమిస్ట్రీ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన పరికరాలను ఆసక్తిగా తిలకించారు. వివిధ రకాల ల్యాబ్ టెస్టులగురించి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌజన్య వివరించారు. సిఎం వెంట డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డిఎస్‌యుఎల్ నర్సింహం, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అప్పలనాయుడు ఉన్నారు.

అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం : జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం : అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని, దీనిలో ఇంజనీర్లు ముఖ్య భూమిక పోషిస్తున్నారని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్ల సేవలు శ్లాఘనీయమని పేర్కొన్నారు. స్థానిక జిల్లాపరిషత్ కార్యాలయంలో పంచాయితీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని, శుక్రవారం ఇంజనీర్స్ డే సందర్భంగా జెడ్‌పి చైర్మన్ ఆవిష్కరించారు. అనంతరం సమావేశ మందిరంలో జరిగిన ఇంజనీర్సడే వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన పుట్టిన రోజును ఇంజనీర్స్ డే గా ప్రకటించడం, ఇంజనీర్లందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ఆచార్య జీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ, విశ్వేశ్వరయ్య గొప్పదనాన్ని వివరించారు. ఏ ప్రాంత అభివృద్ధి అయినా అక్కడి ఇంజనీర్లమీదనే ఆధారపడి ఉందని అన్నారు. ఇంజనీర్సడే సందర్భంగా సుమారు 75 మంది ఇంజనీర్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయితీరాజ్ ఎస్ఈ బిఎస్ఆర్ గుప్త, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బి.ఉమాశంకర్, ఇఇ కెజిజె నాయుడు, పిఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రమణమూర్తి, వసంత అప్పారావు, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఇఇలు, డిఈలు, జెఇలు, ఎఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నిర్బంధించడం ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే

విశాలాంధ్ర - భోగాపురం : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయనగరంలో మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి వస్తున్న నేపథ్యంలో నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లోకం మాధవిని ఆమె స్వగృహం వద్ద పోలీసులు గృహ నిర్బధం చేసారు. ప్రజాధనాన్ని దుర్వి నియోగం చేస్తూ ప్రశ్నించే వారిని నిలువరించడం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని, ఎక్కడ రాష్ట్ర ప్రజలు ప్రశ్నిస్తారో అని భయంతో అక్రమ అరెస్టులు చేయడం జగన్ మోహన్ రెడ్డి పాలనకే సిగ్గు చేటని లోకం మాధవి విమర్శించారు. శుక్రవారం తెల్లవారుజామున నుంచే ఇంటి చుట్టూ పక్కల పోలీసులు పహారా కాస్తూ ఇలా గృహ నిర్బంధం చేయటం చాలా దారుణం. ఇది రాజ్యాగం కల్పించిన స్వేచ్ఛా సమానత్వాలు ప్రసాదించే సమానత్వపు హక్కును కాలరాయడమేనన్నారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్ల దినోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న వాకర్స్ నడక మైదానంలో ఇంజనీర్ల దినోత్సవాన్ని క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు(సి. హెచ్.రమణ) నిర్వహించారు. ముందుగా విద్యావేత్త, ఆధునిక భారత ప్రాజెక్టుల రూపశిల్పి భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలవేసి క్లబ్ సభ్యులంతా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు రమణ, క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు మాట్లాడుతూ నీటిని నిల్వ ఉంచే ఎన్నో ప్రాజెక్ట్ లకు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య మేధస్సుతో శ్రీకారం చుట్టారని,అందుకే ఆయన జయంతి రోజున ఇంజినీర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామని, ప్రపంచాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇంజినీర్లది కీలకపాత్ర పోషిస్తున్నారని ఇంజినీర్ల సేవలను కొనియాడారు. కార్య క్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు వై. నలమరాజు, కోశాధికారి జి.గోవిందరావు, వాకర్స్ క్లబ్ పెద్దలు పైడయ్య, తాడ్డి ఆదినారాయణ, ఆర్.సి.హెచ్. అప్పలనాయుడు, ఐ.వి.ప్రసాదరావు, జనార్ధన్ మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జనసేన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - పాచిపెంట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి జనసేన కార్యకర్తలు శుక్రవారం మండల కేంద్రమైన పాచిపెంటలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఆర్ పి బొంజుదేవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు పరిపాలనలో ఎలాంటి మచ్చ లేకుండా ఉన్న మాజీ ముఖ్యమంత్రిని అధికార పార్టీ అండదండలతో అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టించారని అన్నారు. సైకో జగన్ పోవాలి సైకిల్ రావాలని నినాదాలు చేశారు ప్రజలంతా ముఖ్యమంత్రి తీరును గమనిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికలలో వైకాపాకు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలుగుదేశం జనసేన పార్టీలు సంయుక్త కార్యాచరణతో ముందుకు వెళతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విన్నింటిప్రసాద్ బాబు మాజీ జడ్పిటిసి మంచాల పారమ్మ జనసేన పార్టీ నాయకులు మండల కన్వీనర్ గొర్ల జగదీశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు జరజాపు ఉపేంద్ర రౌతు దినేష్ తో పాటు పాలూరి టిడిపి జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మసీదులో ప్రార్థనలు చేసిన మాజీ ఎమ్మెల్యే కేఏ నాయుడు

విశాలాంధ్ర - గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు రావాలని కోరుతూ శుక్రవారం గజపతినగరంలోని మదీనా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పాసర్ల ప్రసాద్ బండారు బాలాజీ వేమలి చైతన్య బాబు అట్టాడ లక్ష్మీనాయుడు తదితరులు పాల్గొన్నారు